తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
10 ఏప్రిల్ 2026
పేజీలు - 8



# 'మన ఇసుక వాహనం' అమలు

- ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి....
- ఇసుక పంపిణీలో పారదర్శకతకు కట్టుదిట్టమైన చర్యలు
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు బ్యూరో,ఏప్రిల్09(జనం సాక్షి):** నేటి నుండి పది మండలాలలో "మన ఇసుక వాహనం" అమలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, స్థానిక గృహ నిర్మాణాలకు, ఇందిరమ్మ ఇండ్లకు, ప్రభుత్వ చేపట్టిన నిర్మాణ అవసరాలకు కావలసిన ఇసుకను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం 'మన ఇసుక వాహనము" పేరుతో ఇసుక పాలసీని అమలులోకి తీసుకొని వచ్చిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ప్రజలకు, ఇందిరమ్మ ఇండ్లకు, ప్రభుత్వ చేపట్టిన నిర్మాణ అవసరాలకు ఇసుకను కనిష్ట ధరకు అందించడమే కాకుండా, ప్రైవేటు వ్యక్తులకు ఆస్కారం లేకుండా, అత్యంత పారదర్శకంగా నేరుగా ప్రభుత్వమే ఇసుకను వినియోగదారులకు సరఫరా చేయనుంది. ఇసుక రవాణాతో ఇబ్బందులు అదిగమించడంతో పాటు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ తగిన చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టరు, చైర్మన్, ఇసుక యాజమాన్య సంస్థ, ములుగు తెలుపడమైనది.రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన "మన ఇసుక వాహనం" అమలు మన ములుగు జిల్లా లోని 10 మండలలో అందుబాటులోకి వచ్చింది. జిల్లాలోని మొట్లగూడెం, పస్రా, రాఘవపట్నం, రంగాపూర్, సోమలగడ్డ (గోవిందరావుపేట మండలంలో) గ్రామాల్లో ఇసుక రీచ్లను ఏర్పాటు చేశారు.కాతిగూడెం,రాజుపేట, మరియు బోరెనర్సాపూర్ (మంగపేట మండలంలో) బుట్టాయిగూడెం(కన్నాయిగూడెం మండలంలో): దానవాయిపేట,వెంకటాపురం (జెడ్), మరియు వడగూడెం (జెడ్) (వెంకటాపురం మండలంలో)నర్సాపూర్, పంటాపూర్, ఉరట్టం, మేడారం, బొల్లేపల్లి, రంగాపూర్, మరియు కాల్వపల్లి (ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలో)మరియు కొండాయి మరియు మానసపల్లి (ఏటూరునాగారం మండలంలో) ఇట్టి ఇసుక రీచ్ లను ఇసుకను గృతించి 'మన ఇసుక వాహనం" ఆన్ లైన్ వెబ్ సైట్ పొందుపరిచామని, ఇసుక కావలసిన వినియోగదారులు, ఆన్ లైన్ వెబ్ సైట్ https://tsmiv.cgg.gov.inలో వారి వివరములను నమోదు చేసుకొని, కావలసిన ఘనపరిమాణానికి ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ లేదా యూపీఐ ద్వారా చెల్లింపులు చేసి ఇసుకను నేరుగా ఇంటి వద్దే పొందవచ్చు.జిల్లా యంత్రాంగం ఇసుక రవాణా చేయాల్సిన దూరాన్ని బట్టి ధర నిర్ణయించినారు.ఇసుక సరఫరా సమాచారం కొరకు స్థానిక తహసిల్దార్ని సంప్రదించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిఆర్డిఓ చంద్ర శేఖర్ రెడ్డి,ఏడి మైన్స్ జయ రాజు,పిడి హౌసింగ్ సూర్య నారాయణ,ఇరిగేషన్ అధికారులు,తహసీల్దార్లు,ఎంపిడిఓ లు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.




# కేఎంసీలో ర్యాగింగ్ కలకలం!

## హాస్టల్ నుంచి బహిష్కరణ

- కాలేజీ నుంచి 3 నెలల సస్పెన్షన్
- విద్యార్థుల పై చర్యలకు అధికారుల సమాయత్తం

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 09 (జనం సాక్షి) :** వరంగల్ అధికారులు ఎన్ని కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నప్పటికీ రాగింగ్ భూతం విద్యార్థులను వదిలిపెట్టడం లేదు . వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ తలెత్తింది. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను మోకాళ్ళ పై కూర్చోబెట్టి ఇబ్బందులకు గురి చేశారని జూనియర్ విద్యార్థులు కళాశాల అధికారులకు ఫిర్యాదు చేశారు.

వార్త మెయిన్ 12లో



# పోస్టల్ బ్యాంక్ బీపీఎల్ అవినీతి

## సమీప పోస్ట్ ఆఫీస్‌లో అవకతవకలు..

- వేరువేరు ఖాతాల నుండి మూడు నుండి నాలుగు లక్షలు వరకు స్వాహా..!

**లక్ష్మణ చందా, ఏప్రిల్ 9, (జనం సాక్షి) :** లక్ష్మణ చాంద మండలం లో నీ పోస్టల్ బ్యాంకులో బిపిఎల్ గా పనిచేస్తున్న దుర్గాప్రసాద్ అనే ఉద్యోగి అవినీతికి పాల్పడ్డాడు ఈ అవినీతిని లక్ష్మణ్ చంద గ్రామానికి చెందిన తిరుమల రెడ్డి యొక్క మనమరా లు సుకన్య సమృద్ధి యోజన పథకం కు డబ్బులు ఒక్క లక్ష యాభై వేలు వేయమని ఇచ్చినాడు పదేపదే బుక్కు ఇవ్వమని అడగగా ఆ విషయాన్ని దాటా వేశారు

వార్త మెయిన్ 3లో

# వయోవృద్ధులు, స్త్రీ, శిశు, మాత సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- క్షేత్రస్థాయిలో అంగన్వాడి సేవల బలోపేతానికి మొబైల్ ఫోన్లు పంపిణీ
- ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 23 వరకు పోషన్ పక్వాడ కార్యక్రమం, జిల్లా నుండి ప్రారంభం
- రాష్ట్ర మంత్రి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 09(జనం సాక్షి):** మహబూబాబాద్ పట్టణంలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభించి, అంగన్వాడి టీచర్లకు (1313) మొబైల్ ఫోన్లు పంపిణీ, పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఎమ్మెల్యేలు డాక్టర్ భూక్య మురళి నాయక్, కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి లతో కలిసి ప్రారంభించిన, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క). గురువారం మహబూబాబాద్ పట్టణంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ప్రారంభించారు, వృద్ధుల సంరక్షకులకు జీవనశైలి మెరుగుపడడం కోసం ఉపయోగపడుతుందని వారి యొక్క ఒంటరితనాన్ని పోయి సంతోషంగా ఉండటం కోసం రూపొందించబడిన ఈ కేంద్రం ద్వారా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మిగతా 11లో..

# ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా



**కౌటాల ఎప్రిల్ 09 (జనంసాక్షి):** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ బడగే సంతోష్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 15లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణానానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌటాల మండలంలోని తాటిపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి కాలనీ లలో డ్రైనేజ్, సీ సీ రోడ్ల నిర్మాణ పనులు చేపిస్తామని తెలిపారు. గ్రామానికి సీ సీ రోడ్లను మంజూరు చేయించిన ఎమ్మెల్సీ దండే విఠల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బడగే సంతోష్, ఉప సర్పంచ్ డోంగ్రీ. కేశవ్, వార్డు సభ్యులు తిరుపతి, సాగరి,బండు, అరవింద్, సునీత, మాజీ ఎంపీటీసీ రాందాస్ రావుత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గావుడే హనుమంతు, గ్రామ పెద్దలు బోయర్ దివాకర్, సందీప్, ఎల్ములే దత్తు పటేల్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపు..!



**కుబీర్, ఏప్రిల్ 09, (జనంసాక్షి):** కుబీర్ మండలంలోని పార్డి (బి) గ్రామంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక గంజాయి గస్తీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుబీర్ ఎస్సై శ్రీనివాస్ గ్రామస్తులతో సమావేశమై, మత్తు పదార్థాల వల్ల కలిగే వినాశకరమైన పరిణామాలపై సుదీర్ఘంగా వివరించారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యమే కాకుండా, కుటుంబాలు కూడా ఆర్థికంగా చితికిపోతాయని హెచ్చరించారు. గంజాయి సాగు చేయడం, విక్రయించడం లేదా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో కొత్త వ్యక్తుల కదలికలు ఉన్నా లేదా గంజాయి విక్రేతలపై అనుమానం కలిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడి ప్రవీణ్, శ్రీనివాస్, విజయ్, అంజాద్ ఖాన్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బుయ్యారం గ్రామంలో

# ఘనంగా జల్ మహోత్సవం



**నెన్నెల్, (జనంసాక్షి):** వేమనపల్లి మండలం బుయ్యారం గ్రామంలో జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో 'జల్ మహోత్సవం' కార్యక్రమం గ్రామ సర్పంచ్ కొండి మానస-శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్-డివిజన్ డీఈఈ (ఇంట్రా) మల్లయ్య మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కలుషిత నీటి వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగిం చుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ఏఈఈ సాయికిరణ్ మాట్లాడుతూ, మూలస్థానం నుంచి నీటిని శుద్ధి చేసి, క్లోరినేషన్ అనంతరం ఇంటింటికీ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. నీటి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నీటి సంరక్షణపై అవగాహన పొందారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని అధికారులు పిలుపునిచ్చారు.

# ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




**జనగామ ప్రతినిధి, (జనంసాక్షి):** ఎయిడ్స్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద నాలుగో రోజు ఎయిడ్స్ పై అవగాహన, నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం రెడ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై, ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్థానిక బస్టాండ్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ఎయిడ్స్ నివారణపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే కళాజాత ద్వారా పాటలు ఆలపించి, అవగాహన కల్పిస్తూ ఈ రెడ్ రన్ వాకథాన్ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ.. జిల్లాలో ఎయిడ్స్ (హెచ్ ఐ వి /ఎయిడ్స్ ) వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎయిడ్స్ ఒక నివారించలేని (ఇంకరబుల్) వ్యాధి అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం (ఇన్ఫెక్టెడ్ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ ), వాడిన సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ సురక్షిత పద్ధతులను పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో కూడా (2040) ఎయిడ్స్ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం (1342) మంది బాధితులకు జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ ఆసుపత్రిలో గల ఏఆర్టీ కేంద్రంలో అవసరమైన చికిత్స అందిస్తున్నామన్నారు. అలాగే జనగామ, ఘనపూర్ (స్టేషన్) లలో ఐసీటీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు బాధితులు భయపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. అదే విధంగా పల్లెల్లో, పట్టణాల్లో ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు కళాజాతలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వ్యాధి గురించి సరైన సమాచారం తెలుసుకోవాలని కోరారు. ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం ద్వారా సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చని లికలెక్టర్‌లి స్పష్టం చేశారు. ర్యాలీలో వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఎయిడ్స్ నివారణ" నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డా. అశోక్, ప్రోగ్రామ్ అధికారి (ఎన్టీఈపీ), డా. కమల్ హసన్, డా. శ్రీతేజ, ఏఆర్టీ సెంటర్ వైద్యాధికారులు, ఇతర సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎన్జీఓలు, ట్రాన్స్జెండర్లు, పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్‌కు పరామర్శ



**చెన్నారావుపేట, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలిల తల్లి చిలపాక పోశమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. గురువారం ఆమె దశదినకర్మ కార్యక్రమం ఉండడంతో ఉప్పరపల్లి గ్రామ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ గ్రామ ప్రజలు బంధువులు కలిసి పోశమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖాదర్, చిలపాక రవి, మడ్డి నర్సయ్య, వట్టె శ్రీనివాస్ రెడ్డి, చిలపాక యాకయ్య, బొమ్మెర నరేందర్, చిలపాక అనిల్, చిలపాక బాబు, రవి, బాబు, రాజశేఖర్, సుధాకర్, వినయ్, ప్రణయ్, సాంబ రాజ్, మేకల యాకయ్య, రాజు, చంద్రయ్య, వేణు, నర్సన్న, మేకల రవీందర్, పాల్గొన్నారు.

# ప్రజల అందుబాటులో చలివేంద్రలు

## కొన్నే సర్పంచ్ స్వర్ణలత శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్. అనంతరం వారు



మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారిల దాహార్తి తీర్చేందుకు తమవంతుగా గ్రామంలో బస్టాండ్ వద్ద గ్రామపంచాయతీ వద్ద ఐకెపి సెంటర్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సునీత. గోపాల్. ప్రదీప్. కార్యదర్శి భాగ్యరాజ్. కారోబార్ శ్రీనివాస్. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు

# కేంద్రాలను ఏర్పాటు చేయాలి




**సారంగాపూర్, (జనంసాక్షి):** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ మండల నాయకులు గురువారం తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు. రైతుల కష్టాలను పట్టించుకోని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేవి శంకర్ లక్ష్మీనారాయణ గౌడ్, సతీష్ గౌడ్, వంగ చంద్రశేఖర్ రెడ్డి, గన్నుపోతారెడ్డి ఇప్ప మధుకర్ రెడ్డి, వంగ మోహన్ రెడ్డి, భోజన్న బిక్కు దత్తురాం ధనుంజయ్, పాల్గొన్నారు.

# పశువులను కాపాడుకోవడం ఎంతో అవసరం

## సర్పంచ్ కొంతం చంద్రకళ స్వామి

**బచ్చన్నపేట (జనంసాక్షి):** నేడు వ్యవసాయ రంగంలో పశువులను కాపాడు కోవడం ఎంతో అవసరమని బచ్చన్నపేట మండలంలోని దబగుంటపల్లి సర్పంచ్ కొంతం చంద్రకళ స్వామి అన్నారు. గురువారం



గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాక్షిన్ టీకాలు ఇప్పించడం జరిగింది అన్నారు . అనంతరం వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రైతులు పశువులను నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని వాటి వల్ల ఎంతోమంది చిన్న సన్నకారు రైతులు పాలవల్ల జీవనోపాధి గతంలో ఇప్పుడు పొందుతున్నారని అందు కని పశువులను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ మల్లేశం,వెటర్నరీ మేడం,ఉపేందర్ కనకరెడ్డి, సిద్దులు మరియు రైతులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి , ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం




**ములుగు, (జనంసాక్షి):** ములుగు జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -99 డేస్ కార్యక్రమం లో హెల్త్- వీక్‌లో భాగంగా "హెచ్ఐవి మరియు ఎయిడ్స్" పై అవగాహన కార్యక్రమాలు, హెచ్ఐవి స్క్రీనింగ్ క్యాంపులు , వాక్ తాన్ నిర్వహించడం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు,జిజిహెచ్ ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ లు జెండా ఊపి హెచ్ఐవి మరియు ఎయిడ్స ర్యాలీనీ ఉద్దేశించి డిఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స వ్యాధి లక్షణాలు,పరీక్షల,నివారణ చర్యలు, కౌన్సిలింగ్ సెంటర్లు మరియు చికిత్స గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యవంతుల ను చేయాలని తెలిపారు.హెచ్ఐవి ఎయిడ్స నివారణలో ప్రజలు ప్రజాప్రతినిధులు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఈ వ్యాధి నివారించవచ్చునని వివరించారు. గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి గ్రామసభలలో ఇతర మీటింగ్లలో మాట్లాడాలని తెలిపారు.హెచ్ఐవి ఎయిడ్స వ్యాధి అనేది ఒక వైరస్ వల్ల ఒకరి నుండి ఇంకొకరికి హెచ్ఐవి వైరస్ కలిగిన రక్త మార్పిడి వల్ల, కలుషితమైన సిరంజిలా వల్ల సురక్షితం కానీ సంభోగం వల్ల ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని, కరచాలనము టాయిలెట్స్ ఈ వ్యాధి వ్యాప్తి చెందని వివరించారు.అనంతరం జిజిహెచ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాల్లో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పరీక్షలు చేసుకోవాలని పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. డిఎం అండ్ హెచ్ఓ మరియు జిజిహెచ్ సూపరిండెంట్ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను సందర్శించి ట్రాన్స్ జెండర్స్ ఈ క్లినిక్ సేవలను వినియోగించుకోవాలని ఈ క్లినిక్ ప్రతి గురువారము ట్రాన్స్ జెండర్స్ కు వైద్య సేవలు అందిస్తుందని వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స ర్యాలీ జిజిహెచ్ ములుగు నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ వరకు నినాదాలతో నిర్వహించారు. మానవ హారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగనేష్ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్పతి, ఫిజీషియన్ డాక్టర్ బిక్షపతి రావు,నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా హెల్త్ ఎడ్యుకేషన్ భాస్కర్ హెచ్ఐవి ఎయిడ్స కంట్రోల్ డిస్టిక్ కోఆర్డినేటర్ జ్యోతి, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, స్టాఫ్ నర్సులు,ఆశ వర్కర్లు,సిబ్బంది, హెచ్ఐవి మీద పనిచేస్తున్న దిశ సిపిఎం జ్యోతి,ఐసిటిసి కౌన్సిలర్లు ,స్వచంధ సంస్థలైన మారి,లింక్ వర్కర్స్ ,సంపూర్ణ సురక్ష,నెట్వర్క్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి సర్పంచ్ కుటుంబాన్ని

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, ఏప్రిల్ 9(జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత - మొగిలి తల్లి చిల్లపాక పోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె చిత్రపటం వద్ద గురువారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ సొసైటీ చైర్మన్ లు చింతకింది వంశీ, మూరహరి రవి, గ్రామ అదక్షులు అందె వెంకట్రాములు, గ్రామ ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉడుగుల సాంబయ్య, వట్టె మధుకర్ రెడ్డి, పెరుమాండ్ల విజేందర్, చెలకలపెల్లి వీరస్వామి, మండ యాకయ్య, ఎండీ షరీఫ్, ఎండీ యాకుబ్, కాసాని కుమార్, చిలపాక బాబు, కుక్కల అశోక్, ఎండి బందేల్లి, చిలపాక బాబు, యాకయ్య, రవి, నవీండ్ల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మక్కజొన్నల

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** ప్రభుత్వం మక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను చెన్నారావుపేట మండల కేంద్రంలో వెంటనే ప్రారంభించాలని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ పేడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల వద్ద క్వింటాల్ కు రూ. 2400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి.

# ప్రజా పాలనలో ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

### 19వ వార్డులో హెల్త్ క్యాంప్ విజయవంతం

### కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్

**పరకాల, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణంలోని 19 వ వార్డులో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేశారు. అనంతరం కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచింది అన్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందించేందుకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ స్వాతి, డాక్టర్ వంశీ రెడ్డి, డాక్టర్ జ్యోతి రాజకుమార్, ఏఎన్ఎం ఎస్. రజిత, భాగ్యలక్ష్మి కల్పన భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు సౌందర్య, సుభద్ర, అంగన్వాడీ టీచర్లు విజయ, మల్లికాంబ, దుప్పటి రాజేష్, ఎండి షఫీ, వెల్తురు చిన్ని, నజీర్, రాహుల్, సురేష్, సాయి, సన్నీ తదితరులు పాల్గొన్నారు. రైతుల వద్ద మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# మాతృమూర్తి జ్ఞాపకార్థం మహిళలకు చీరల పంపిణీ

### చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మాతృ ప్రేమ వెలకట్టలేనిదని తన తల్లి తొగరు విజయ గోవర్ధన్ రెడ్డిల జ్ఞాపకార్థం సామాజిక సేవ చేయడం సంతృప్తినిస్తుందని చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు. తన మాతృమూర్తి జ్ఞాపకార్థం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆయన గురువారం మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సముచిత గౌరవం లభించాలని తన తల్లి పై ఉన్న గౌరవంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిరుపేద మహిళలకు అండగా నిలవడమే అసలైన సేవా గుణమని ఆయన పేర్కొన్నారు. తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చెన్నారెడ్డిని స్థానిక మహిళలు ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కోశాధికారి గంగిడి కవిత, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# ఇంటి పన్ను డబ్బులు సొంతానికి వాడుకోలేదు

### నర్సంపేట ఎస్టిఓలో జమ చేశాను

### కంది గడ్డ తండా పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ మధు



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** ఇంటి పన్ను డబ్బులు తన సొంతానికి వాడుకోలేదని నర్సంపేట ఎస్టిఓలో జమ చేసినట్లు కంది గడ్డ తండా పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ మధు తెలిపారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంది గడ్డ తండా గ్రామంలో గ్రామస్తుల నుండి వసూలు చేసిన ఇంటి పన్ను డబ్బులు రూ. 20 వేలు ఈనెల 6వ తేదీన సోమవారం నర్సంపేట ఎస్టిఓలో జమ చేసినట్లు తెలిపారు. నర్సంపేట ఎస్టివోలో జమ చేయకుండా తన సొంతానికి వాడుకున్నాడని మాజీ సర్పంచ్ గుగు లోతు స్వామి నాయక్ కావాలని తన పై ఆరోపణలు చేస్తూ ఎంపీడీవో ఆయేషా పర్వీన్ కు ఫిర్యాదు చేశాడన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన డబ్బులు తన సొంతానికి వాడుకోవాల్సిన అవసరం తనకు లేదని డంపింగ్ యార్డ్ స్థలం ఆక్రమించుకొని మాజీ సర్పంచ్ కుమారుడు గుగులోతు కృష్ణ వరి పంట వేసుకున్నాడని అందుకు ప్రశ్నించినందుకు కక్షగట్టి నాపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. గ్రామ ప్రజలు అంతా గమనించాలని ఆయన కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్‌ను

## పరామర్శించిన టీఎస్జేయు జిల్లా నేతలు



**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీనియర్ జర్నలిస్టు కెక్కర్ల జగన్ ను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్‌జేయూ) నాయకులు గురువారం పరామర్శించారు. ఇటీవల జగన్ తండ్రి సాంబయ్య అనారోగ్యం తో మృతి చెందగా వారిని పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ అప్పం కిషన్, టిఎస్ జేయు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మాటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శి కడపక రవి,సభ్యులు మారపల్లి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# పశువులకు గాలి కుంటూనివాణ టీకాలు



**సారంగాపూర్, (జనంసాక్షి):** సారంగాపూర్ మండలంలో ప్యారమూ ర్ గ్రామంలో పశు వైద్యాధికారి నందకుమార్ ఆద్వర్యంలో గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాలు వేయడం వేశారు.పశువులకు ఎలాంటి వ్యాధి వచ్చిన తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకునూర్ వరలక్ష్మి ఉపసర్పంచ్ రాంరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మి ఉమ్లా నాయక్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 09, ( జనం సాక్షి ) :**మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య నాయకత్వం లో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యమని గుగులోతు లక్ష్మీ ఊమ్ల నాయక్ అన్నా రు. చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామ పరి ధిలోని కుచ్చి గుట్ట తండాలో గురువారం ఫతేపూ ర్ గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మీఊమ్ల నాయక్ సి సి రోడ్ పనులు పనులు ప్రారంభించడం జరిగిం ది. నాన్న ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ముఖ్య ధ్యేయంగా రానున్న రోజు ల్లో మరిన్ని పనులు చేపడుతూ మన గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు శాంతమ్మ మున్నా,బాలరాజు, వెంకన్న, మహేంద ర్, సుచిత్ర,గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్, మాజీ పాక్స్ డైరెక్టర్ ఊమ్ల నాయక్ మాజీ సర్పంచ్ రూప్ల నాయక్, మోహన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆరోగ్యానికి 'హెచ్‌పీవీ' రక్షణ కవచం

## కుబీర్ కేజీబీవీలో అవగాహన సదస్సు



**కుబీర్, ఏప్రిల్ 09, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియపై ఆరోగ్య సిబ్బంది విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది సరస్వతి, సులోచన మాట్లాడుతూ.. మహిళల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న గర్భాశయ క్యాన్సర్‌ను హెచ్‌పీవీ టీకా ద్వారా సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. బాల్యంలోనే ఈ టీకా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ బారిన పడకుండా రక్షణ లభిస్తుందని వారు వివరించారు. వ్యాక్సిన్ పట్ల తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేదా భయాందోళనలు పెట్టుకోవద్దని, ఇది పూర్తిగా సురక్షితమైనదని తెలిపారు. తమ పిల్లల ఆరోగ్యవంతమైన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాను అర్హులైన బాలికలందరూ వేయించుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. టీకాతోనే విద్యార్థినుల సురక్షితమైన భవిష్యత్తు సాధ్యమని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకం పేదలకు జీవనోపాధి



**నెరడిగొండ ఏప్రిల్9(జనంసాక్షి):**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకం పేదల జీవనోపాధికి ఎంతో ఉపయోగపడుతుందని మండల ఎంపీడీఓ శేఖర్ పేర్కొన్నారు.గురువారం రోజున మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరదిలోని ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఎంపీడీఓ శేఖర్ ఉపాధి హామీ ఏపీఓ వసంత్ రావు జీపీ సర్పంచ్ రూపావత్ వెంకట్ రాం లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో పనులు నిర్వహించాలని సూచించారు.పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. కూలీల హాజరు,వేతనాల చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదల జీవనోపాధికి ఎంతో దోహదపడుతోందని పేర్కొన్నారు.

# మండల స్థాయి టి-10 క్రికెట్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

## ఫ్రెండ్స్ యువజన సంఘం బాధ్యులు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 9 ( జనం సాక్షి):** చెన్నారావుపేట కాలనికి చెందిన గ్రామ పెద్ద బర్ల దేవదాస్ జ్ఞాపకార్థంగా అయన కుమారుడు గ్రామపెద్ద బర్ల శ్రీకాంత్ ఆర్థిక సౌజన్యంతో నేడు శుక్రవారం నిర్వహించ తలపెట్టిన మండల స్థాయి టి- 10 క్రికెట్ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఫ్రెండ్స్ యువజన సంఘం బాధ్యులు కోరారు. ఈ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరుతూ గురువారం ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎస్సై రాజేష్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కంది శ్వేతకృష్ణచైతన్య రెడ్డిలకు ఇన్విటేషన్ కార్డులను అందించి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ చెన్నారావుపేట కాలనికి చెందిన కీర్తిశేషులు గ్రామ పెద్ద బర్ల దేవదాసు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గ్రామ పెద్ద బర్ల శ్రీకాంత్ ఆర్థిక సౌజన్యంతో క్రికెట్ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామాలలో ఉన్న క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బర్ల శ్రీకాంత్, ఫ్రెండ్స్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాధు నర్సింగరావు, నర్మెట యాదగిరి, సాధు రాజు, సంఘ అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, మాజీ అధ్యక్షులు మందుల సాగర్, మాదాసి ప్రవీణ్, నాయకులు నర్మెట్ట సాంబయ్య ఆకులపెల్లి అజయ్, నర్మెట్ట యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా నాంచారమ్మ జాతర నిర్వహించాలి



**వెంకటాపూర్(రామప్ప),ఏప్రిల్09(జనం సాక్షి):-**ఆదివాసీల అస్తిత్వాన్ని ప్రతిబింబించేలా నాంచారమ్మ జాతరను వైభవంగా నిర్వహించాలని తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు.గురువారం రామానుజాపురం గ్రామంలో శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి సమక్షంలో జాతర ఉత్సవ కమిటీని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉత్సవ కమిటీ చైర్మన్ గా నాంచారమ్మ జాతరను నిర్వహించామని ఈసారి యువ నాయకత్వానికి ఉత్సవ కమిటీ బాధ్యతలను అప్పగించడం జరుగుతుందన్నారు.మే 1 నుంచి జరిగే జాతరకు రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి ఎరుకల కులస్తులు,భక్తులు హాజరవుతారని వారికి అన్ని రకాల వసతులు కల్పించేలా ఉత్సవ కమిటీ పని చేయాలని కోరారు.అందరినీ కలుపుకొని ముందుకు పోవాలని అప్పుడే జాతర విజయవంతం అవుతుందన్నారు.ఈ సందర్భంగా పలువురికి సన్మానం చేశారు.మంత్రి సీతక్క సహకారంతో జాతరకు ఏర్పాట్లు....మంత్రి సీతక్క సహకారంతో జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు కల్పించేలా పనిచేస్తామని శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. రామానుజాపూర్ గ్రామ పరిధిలో కాకతీయుల కాలంలో నిర్మించిన ఐదు శివలింగాలతో కూడిన పంచకూటాలయంగా పిలవబడే నాంచారమ్మ ఆలయం ఎంతో విశిష్టమైనదన్నారు.అభివృద్ధి పేరుతో విప్పి కుప్పపెట్టిన ఆలయాన్ని పునర్నిర్మి ంచేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాన న్నారు.జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు కల్పించేలా అధికారులు పనిచేయాలని కోరారు. మే ఒకటి న జరిగే నాంచారమ్మ జాతరలో ప్రతి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోందని, నాంచారమ్మ జాతర నిర్వహణలో ముందుండి నడిపించిన రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు కృషి అభినందనీయమన్నారు.నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా పల్లకొండ భాస్కర్...నాంచారమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్గా పల్లకొండ భాస్కర్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడారు. ఆదివాసుల సంప్రదాయాలకు అనుగుణంగా జాతరను నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించేలా ఉత్సవ కమిటీ పని చేస్తుందని అన్నారు. తనకు మొదటిసారి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజుకు ఇతర ఎరుకల కులస్తులు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రామానుజపురం గ్రామ సర్పంచ్ అశోక్,మాజీ ఎంపీటీసీ బుర్ర సమ్మయ్య,ఉప సర్పంచ్ రావుల రవీందర్,ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు,జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి,జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్, భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు సుభాష్, తెలంగాణ ఆదివాసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అంగడి ప్రశాంత్ , మహిళా నాయకురాలు దేవరాయ రజిత తదితరులు ఉన్నారు.

# జీవనోపాధికై ఫాస్ట్ ఫుడ్ స్టాండ్‌ను అందించిన పైడాకుల అశోక్




**గోవిందరావుపేట. ఏప్రిల్. 09.04.26.( జనం సాక్షి)** మండలంలోని. చల్వాయి గ్రామానికి చెందిన నిరుపేద ఎండి గౌస్ భాషా కు జీవనోపాధి కొరకు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ గురువారం ఫాస్ట్ ఫుడ్ స్టాండ్ ను అందించారు. ఈ సందర్భంగా అశోక్ తండ్రిగారైన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా డిసిసి మాజీ సభ్యులు పైడాకుల కృష్ణమూర్తి,ఫాస్ట్ ఫుడ్ స్టాండ్ ను గౌస్ పాషా కు బహుకరించి మాట్లాడారు. ప్రజా సేవయే పరమావధిగా నా కుమారుడు అశోక్. నిరంతరం సేవలు చేయడం అభినందనీయం అని, ప్రజా సేవ చేయాలనే నా ఆలోచనను శిరసా వహిస్తూ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ, ఆర్థిక భరోసా ఇస్తూ నా పేరును, కాంగ్రెస్ పార్టీ పేరును నిలబెడుతూ అశోక్ చేస్తున్న ప్రయాణం ఎందరికో ఆదర్శనీయం కావాలి అని, జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్న ఎండి. గౌస్ పాషా కుటుంబానికి ఫాస్ట్ ఫుడ్ స్టాండ్ విరాళంగా ఇచ్చి, వారి కుటుంబానికి అండగా నిలబడిన అశోక్ జీవితంలో ఇంకా ముందుకు వెళ్ళి, ఇలాగే పేద ప్రజలకు సహాయం అందిస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉండాలని ప్రజాసేవలో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాశ్, గ్రామ సర్పంచ్ మేకల రాధ - సుదర్శన్, గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, తేళ్ల హరిప్రసాద్, చిక్కుల వెంకటేష్, చాపల ఉమాదేవి, బోనగాని సారయ్య, గణపాక సుధాకర్, కాసర్ల రాంబాబు, కుడిమెల నాగరాజు, ఎండి.రఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి**



**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం,(జనంసాక్షి):** సమిష్టిగా ఉండి సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు, అక్రిడిటేషన్ కార్డులు సాధించుకోవాలనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి. దయాసాగర్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా దయాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలి స్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడి యా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటు న్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలికంగా పనిచేస్తుందన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండా గా కృషి చేస్తుందన్నారు. సుదీర్ఘంగా పెండింగ్ లో ఉన్న ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలి స్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం తదితర సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం సంప్రదిం పులు చేస్తూ వినతిపత్రాలు, దరఖాస్తులు ఇస్తూ ముఖ్యమంత్రి, మంత్రులు, కలెక్టర్ల దృష్టికి తెస్తుందన్నారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఫీజు రాయితీ కల్పించడం లేదనీ, కావున అట్టి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ 2026 నూతన డైరీ నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, రోంటాల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రెటరీ టి.దుర్గయ్య, సలహాదారు రమేష్, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి కమలాకర్, కోశాధికారి భాస్కర్, మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, జోవర్ధన్, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకంకు అర్హులైన యువతకు ఆహ్వానం

**జిఎం ఇండస్ట్రీస్ ఏ.సిద్ధార్థ రెడ్డి**




**ములుగు, (జనంసాక్షి):-** ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా అర్హత కలిగిన యువతకు దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో పని నేర్చుకునే అవకాశం కల్పించబడుతుందని జిఎం ఇండస్ట్రీస్ ఏ.సిద్ధార్థ రెడ్డి తెలిపారు. ఆర్థిక సహాయం ప్రతి నెల రూ. 9,000/- వరకు స్టైపెండ్ అదనంగా రూ. 6,000/- వన్‌టైమ్ పేమెంట్ వ్యవధి 6 నుండి 9 నెలల ఇంటర్న్‌షిప్ ప్రయోజనాలు ప్రముఖ కంపెనీలలో ప్రాక్టికల్ అనుభవం వివిధ రంగాలలో నైపుణ్యాల అభివృద్ధి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు మార్గం, అవకాశాలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందుబాటులో ఉంటాయి. అర్హత విద్య పూర్తి చేసిన యువత లేదా చదువుతో పాటు ప్రాక్టికల్ అనుభవం పొందాలనుకునే వారు ఎలా దరఖాస్తు అధికారిక వెబ్‌సైట్ pminternship.mca.gov.in లేదా పోస్టర్‌లో ఉన్న కోడ్ స్కాన్ చేయాలి సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 116 090 ను సంప్రదించండి.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారి జాదవ్ అంబాజీ**



**లక్ష్మణ చందా, (జనంసాక్షి):** మండలంలోని న్యూ కంజర్ గ్రామపంచాయతీ లో బంటు సుశీల నూతన ఇందిరమ్మ ఇల్లును మండల ప్రత్యేక అధికారి జాదవ్ అంబాజీ గురువారం రోజున గృహప్రవేశం చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామపంచాయతీలో త్వరితగతిన గృహ ప్రవేశాలు నిర్వహించి పూర్తి చేయాలని తెలియజేశారు. ఇందిరమ్మ లబ్ధి దారునికి, మరియు సర్పంచ్ మోహన్ రెడ్డి కి స్పెషల్ ఆఫీసర్ యాదవ అంబాజీ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రాధా రాథోడ్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ ముత్యం, పంచాయతీ కార్యదర్శి షబానా, ఐకెపి మహిళలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్




**కాళేశ్వరం , (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామ పంచా యతీ ఆధ్వర్యంలో కాళేశ్వరం బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి ఈ చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ , వార్డు సభ్యులు మహేష్ , ఇమ్రాన్, సంతోష్ మరియు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.ద

## ఆర్టిజన్ కార్మికుల రెండవ రోజు నిరవధిక సమ్మె

**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం,(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ప్రధా న గేట్ ముందు విధులు బహిష్కరించి నా ఆర్టిజన్ ల నిరవధిక సమ్మె రెం డవ రోజుకు చేరింది. విద్యుత్ సంస్థలలో పనిచేసే ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని కొంతకాలంగా కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభు త్వము స్పందించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికులు ఆందో ళన చేపట్టారు. కేటీపీలోని 10 సంఘాలకు చెందిన 800 మంది ఆందో ళనలో పాల్గొన్నారు. విధుల్లో ఆర్టిజన్ కార్మికులు పనిచెయ్యక పోవడంలో మొదటి దశ 500 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలిగింది.



## విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**నిర్మల్ బ్యూరో, (,జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్లో గురువారం "దీక్షా డిగ్రీ కళాశాల ఆన్యువల్ డే" ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యు.గంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎం చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే పోటీ ప్రపంచంలో ఏప్పటికప్పుడు స్కిల్స్ అప్డేట్ చేసుకోవాలన్నారు. జీవితంలో ఉద్యోగము సాధించడం ఒక్కటే లక్ష్యం కాదని మంచి తెలివితేటలూ ఉంటే ఎక్కడైనా బతకచ్చున్నారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు శ్రీహరి మరియు దీక్షా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యం.శ్రీధర్ దీక్ష కళాశాల డైరెక్టర్స్ సి.వెంకట్ రెడ్డి టీ.ప్రమోద రావు కె.శంకర్అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం



**ఖానాపూర్ రూరల్ (జనంసాక్షి):** ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించాలని ఖానాపూర్ శ్రీ శిశు సంక్షేమ శాఖ సి డి పి ఓ శ్రీలత అన్నారు. గురువారం ఖానాపూర్ రాజీవ్ నగర్ అంగన్వాడీ సెంటర్ ను ఆమె పరిశీషిలించారు. ఈ సందర్భంగా సెంటర్ లోని రిజిస్టర్ లో పిల్లల బరువులు ఎత్తులు సక్రమంగా ఉన్నాయలేదా అని ఆమె పరిశీషిలించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ ఈ నెల 9 తేదీ నుండి 23 వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహిం చాలని అంగన్వాడీ టీచర్లకు ఆమె సూచించారు. పిల్లల తల్లులకు పిల్లల ఆరోగ్యం పౌష్టిక ఆహారం పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బిడ్డకు అమృతం తల్లిపాలు

**పర్యావరణానికి రక్షణ ప్లాస్టిక్ రహితం!**

**కుబీర్, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంలోని మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం మహిజా, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సత్యశీల మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమని, తల్లిపాలు బిడ్డలో వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యంగా ఉంచుతాయని వివరించారు. తల్లులు బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ కేంద్రం మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రంలోనే స్వయంగా కుట్టించిన గుడ్డ సంచులను గర్భిణీలు, బాలింతలకు పంపిణీ చేశారు. కూరగాయలు, నిత్యావసరాల కోసం ప్లాస్టిక్ కవర్లకు బదులు వీటినే వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త గిరిజా, గర్భిణీలు, బాలింతలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## సఖి సెంటర్ సేవలు పోక్సో చట్టంపై అవగాహన




**చెన్నారావుపేట, ఏప్రిల్ 9 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సఖి సెంటర్ సేవలు, పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం సఖి సెంటర్ కేస్ వర్కర్ స్వప్న, చైల్డ్ లైన్ సూపర్వైజర్ కల్పన పాల్గొని మాట్లాడారు. సఖి సెంటర్ చైల్డ్ లైన్ మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖల అద్వర్యంలో పనిచేస్తుందని తెలిపారు.సఖి సెంటర్ ద్వారా మహిళలకు, పిల్లలకు అందించే సేవలను వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్, పోలీస్ సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాలబాలికలకు పోస్కో చట్టం వర్తిస్తుందని ఎవరైనా లైంగిక హింసకు గురి అయినట్లయితే ఈ చట్టం కింద శిక్షకు గురవుతారని తెలిపారు. ఆపద సమయంలో చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .అలాగే అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 181, 1098, 14567 వంటి వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దామెర బండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, (జనంసాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలో రూ 3.14 కోట్లతో చేపట్టనున్న దామెర బండ్ పునరుద్ధరణ పనులను అధికారులతో కలిసి గురువారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామెర బండ్‌ను ఆధునికంగా బ్యూటిఫికేషన్ చేసి ప్రజలకు ఆకర్షణీయ ప్రదేశంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో చెరువును అభివృద్ధి చేస్తామని,అలాగే చెరువు చుట్టూ రింగ్ బండ్ ఏర్పాటు చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయ్యాక పరకాల పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.

## ఘనంగా ఆత్మీయ సన్మానం



**తాండూర్, ఏప్రిల్ 09(జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలం లొ 30సంవత్సరాల నుండి పోచంపల్లి గ్రామస్తులకు ఎటువంటి కష్టం వచ్చిన ప్రత్యక్షంగా ముందుండి అధికారంలో ఉన్న లేకున్నా మీకు నేనున్నా అనే ధైర్యాన్ని నింపిన శ్రీ సురం రవీందర్ రెడ్డి కి పోచంపల్లి గ్రామస్తులంతా ఆత్మీయంగా సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సూరం రవీందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్ష పదవికి రెండవ సారి ఎన్నికై పోచంపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులంతా స్వాగతం పలుకుతూ పూల బొకేలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించి ఊరంతా స్వీట్స్ పంచుతూ ఆనందోత్సవాలు చేశారు . ఈ సందర్భంగా శ్రీ సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మీరంతా నాకు ఆత్మీయులతో సమానమని, మీకు ఏ కష్టం వచ్చినా నేను ముందు ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. పదవి ఉన్నా లేకున్నా నేను ఎప్పుడూ ప్రజా మనిషినేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ మాదారం సర్పంచ్ కుశనపల్లి పెల్లి లక్ష్మణ్ , ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి , వార్డు మెంబర్ గొర్లపల్లి బాణేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జ్యూరీ గల రమేష్ మీస శంకర్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం,(జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నీటి సరఫరా, డ్రైనేజి సిస్టం, మంచినీరు, విద్యుత్తు, బయో మెడికల్ వేస్టేజ్, ఇంటర్ నెట్ సౌకర్యం, అంబులెన్స్, పార్కింగ్ షెడ్స్, ఆక్సిజన్ ప్లాంట్, జనరేటర్స్, ఫైర్ సేఫ్టీ, క్యాజువాలిటీ, డైట్, లాబోరేటరీస్, డయాలసిస్ వింగ్, హ్యూమన్ రిసోర్స్, బ్లడ్ బ్యాంక్, ఫైనాన్సియల్ ఇష్యూస్, బడ్జెట్ రిక్వయిర్ మెంట్ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు సత్వర, సమర్థవంతమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రత, పారిశుధ్యం, రోగుల సౌకర్యాలు మెరుగుపరచడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే డిజిటల్ సేవలు, రిజిస్ట్రేషన్ విధానం సులభతరం చేయడంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కోమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, వైద్యులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణే ఉత్తమ మార్గం : అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే , కలెక్టర్




**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం,0(జనంసాక్షి):** ఎయిడ్స్ పై అవగహన , సమాజ రక్షణ, వ్యాధి గురించి తెలుసుకోవడం రక్షణకు మొదటి అడుగు అని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ మైదానం నుండి డా బిఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీ ని జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం వద్ద జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణే ఉత్తమ మార్గమని, సురక్షిత జీవనం ఆరోగ్యకరమైన సమాజమని అన్నారు. వ్యాధి గురించి తెలుసుకోవాలని అపుడే రక్షణ అపోహలు దూరం అవుతాయని తెలిపారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణకు కట్టుబడి ఉందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులు తీసుకు వస్తాయని తెలిపారు.కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి సురక్షిత జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు.ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు వ్యాధి గురించి తెలుసుకోవడం రక్షణకు మొదటి అడుగు అనే సందేశాన్ని సమర్థవంతంగా చేరవేయగలిగామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు.వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ పద్ధతులు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అపోహలు, వివక్షలను నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా ఎయిడ్స్ వ్యాధి గురించి సరైన సమాచారం ప్రజలకు చేరవేయడం, వ్యాధి నివారణపై అవగాహన పెంపొందించడం, మరియు బాధితుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను తగ్గించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు
# వ్యాధి సోకకుండా టీకాలు



**శాయంపేట, (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని నేరేడు పల్లె గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరేడు పల్లె సర్పంచ్ ఇందిర రాజు పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని పశువులను రోగాల నుండి రక్షించుకోవాలని సూచించారు . ఈ వైద్య శిబిరంలోపశు వైద్యాధికారి డాక్టర్ సునీల్, సిబ్బంది రమేష్ బాబు ,రవి ,సదానందం, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దిగిరాకుంటే పోరాటం ఉధృతం చేస్తాం

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్.**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్ ఈ కార్యాలయం ఎదుట తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీవీఏఈ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ల నిరవధిక సమ్మె 2వ రోజు సమ్మెకు సీఐటీయూ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా కార్యదర్శి జె రాజేందర్ మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికుల పట్ల ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ వివక్ష చూపడం దారుణమన్నారు. అర్హత కలిగిన కార్మికులకు వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని, అన్ మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీఓ 11 ప్రకారం పీస్ రేట్, స్పాట్ బిల్లింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు సీఐటీయూ అండగా ఉంటుందని, అవసరమైతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ కృష్ణమాచారి, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్లు ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ మారుతి, కన్వీనర్ షేక్ నసీరొద్దీన్,జిల్లా డివిజన్ కమిటీల నాయకులు బుచ్చి బాబు, లక్ష్మణ్, రాజేశ్, సతీశ్, మల్లేశ్, శిరీష, శ్రీకాంత్, రమేశ్, సలీం పాషా, సాగర్, ఏకాంబరం, శేఖర్ పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 09 (జనం సాక్షి)**రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయ ప్రాంగణంలో ఈనెల 14న మంగళవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు కందికొండ మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం రంగశాయిపేట మహంకాళి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం కరపత్రాలను, పోస్టర్ లను, డోర్ స్టిక్కర్లను హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత అధ్యాపకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ అధ్యక్షులు చిలుకమారి సంజీవ్ జీ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చాటి చెబుతూ, సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు హిందూ సమ్మేళనాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందువుల ఐక్యతే జాతీయ సమైక్యతకు నిదర్శనం అన్నారు. మన భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఆధ్యాత్మిక గురువులు శ్రీ స్థిత ప్రజ్ఞానంద సరస్వతి, ముఖ్య వక్తగా అఖిలభారత వనవాసి కళ్యాణ పరిషత్ మార్గదర్శి పొన్నపల్లి వెంకట రామ సోమయాజులు, మహిళా వక్తగా విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు బోయినపల్లి రాధ పాల్గొంటున్నట్లు తెలిపారు. రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా భారీ ఎత్తున తరలిరావాలనికోరారు. ఈ కార్యక్రమంలో శంభునిపేట, రంగశాయిపేట ప్రాంతం కాలనీ ముఖ్యులు, ఉత్సవ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

## సహకరించిన సర్పంచ్ బండం శోభా రామ్ రెడ్డి



**కాటారం ఏప్రిల్ 9 (జనం సాక్షి) :** కాటారం మండలంలోని గంగారం లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఇందులో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు యొక్క ప్రాముఖ్యతను రైతులకు మరియు పశుపోషకులకు వివరించడం జరిగింది. సర్పంచ్ పశువులను తరలించడానికి సహకరించారు రైతులకు సమాచారం అందించి పశువులను త్వరగా విడవకుండా ఉండేందుకు సహకరించారు అందరూ టీకాలు వేసుకోవాలని రైతులందరికీ సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూగాలికుంటు వ్యాధి ఒక అంటువ్యాధి కాగా, ఇది పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి మన రాష్ట్రంలో ప్రధానంగా ఎ, ఓ, ఆసియా-1 రకాల వల్ల వ్యాపిస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువుల్లో మరణాల శాతం తక్కువగానే ఉన్నప్పటికీ, పాలు దిగుబడి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వ్యాధి లక్షణాలుగా పశువులకు అధిక జ్వరం (104ఫీ - 106ఫీ), నోరు మరియు కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి నుంచి చొంగ కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. పశువులు మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు మరియు పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని సూచించారు. వ్యాధి సోకిన పశువులను వెంటనే వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ ఉపయోగించాలని తెలిపారు. ఈ సంవత్సరంలో కూడా ఉచిత టీకాల కార్యక్రమం కింద పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, 3 నెలల వయస్సు దాటిన గేదె మరియు ఆవు జాతి పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించి, గుర్తింపుకోసం చెవిపోగు వేయించుకొని, నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి రమేష్, డాక్టర్ ధీరజ్ పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్ సుల్తానాబేగం, పశుమిత్ర నజీమా గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు 82గేదెలకు 40 గోజాతి పశువులకు టీకాలు వేశారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా కీలకం: డా.రూబినా



**భీమదేవరపల్లి:ఏప్రిల్ 9 (జనం సాక్షి**మండలంలోని వంగర గ్రామంలో ఉన్న పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో గురువారం హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు ఆరోగ్య రక్షణలో టీకాల ప్రాధాన్యతను వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా వైద్యురాలు డా. రూబినా మాట్లాడుతూ, హెచ్‌పీవీ వైరస్ మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణమని తెలిపారు. చిన్న వయసులోనే ఈ వైరస్ సంక్రమణకు అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆమె పేర్కొన్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ప్రత్యేకంగా 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ వయస్సులో టీకా తీసుకుంటే ఎక్కువ ప్రభావవంతంగా పనిచేస్తుంది. జీవితకాలంలో ఆరోగ్య రక్షణకు దోహదపడుతుందని చెప్పారు. వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉందని, అర్హులైన బాలికలు ఆలస్యం చేయకుండా టీకా వేయించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా ఈ విషయంపై అవగాహన పెంచుకుని తమ పిల్లల ఆరోగ్య భద్రత కోసం ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. రహ్మాన్,ఆశా కార్యకర్త రాజిత,పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రీన్, నర్సింగ్ సిబ్బంది హారిక తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఈ కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# కబురు ఇస్తే చాలు.. క్యాష్ ప్రైజ్ మీదే

## పోలీసుల బంపర్ ఆఫర్



**కొత్తగూడ ఏప్రిల్ 9 జనం సాక్షి:**మహబూబాబాద్ జిల్లాలో గంజాయి వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టి యువత భవిష్యత్తును కాపాడడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు, గంజాయికి సంబంధించిన నమ్మదగిన సమాచారాన్ని పోలీసులకు అందించిన వారికి 5,000 రూపాయలు వరకు నగదు బహుమతి అందజేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు గూడూరు సిఐ వినయ్ కుమార్ పర్యవేక్షణలో కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. డ్రగ్స్ నిశ్శబ్దంగా యువత జీవితాలను నాశనం చేస్తూ కుటుంబాలను బలహీనపరుస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యత గల పౌరులు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు ప్రజాప్రతినిధులు తమ చుట్టుపక్కల గంజాయి వినియోగదారులు, సరఫరా చేసే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే 8712656999 అనే ప్రత్యేక మొబైల్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వ్యక్తుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని అన్నారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. జిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, మీరిచ్చే చిన్న సమాచారం సమాజంలో ఒక పెద్ద మార్పును తీసుకురాగలదని పోలీసులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



**తొర్రూరు, ఏప్రిల్ 9 (జనం సాక్షి):**ఒకే సంస్థలో పని చేస్తున్న వారందరికీ ఒకే రకమైన సర్వీస్ నిబంధనలు వర్తింపజేయాలని, విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్, అన్ మ్యాన్డ్, స్పాట్ బిల్లర్ల ను రెగ్యులరైజ్ చేయాలని ఎన్పీడీసీఎల్ కంపెనీ జేఏసీ చైర్మన్ ధరావత్ సికిందర్ అన్నారు. విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ అన్ మ్యాన్, స్పాట్ బిల్లర్లు, పీస్ రేట్ వర్కర్లు, ఎస్ పి ఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో రెండవ రోజు సమ్మె చేపట్టారు. జేఏసీ డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు తో కలిసి ధరావత్ సికిందర్ మాట్లాడుతూ ఆర్టిజన్లను రెగ్యూలర్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యాలదేనన్నారు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని, అన్ మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, ఏపిఎస్ఈబీ నిబంధనలు అమలు చేయడంతో పాటు గృహజ్యోతి పథకం ద్వారా బిల్లింగ్ కార్మికులను ఆదుకోవాలని, పీస్ రేట్ కార్మికులకు 30 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లను విద్యార్హత ఆధారంగా రెగ్యూలర్ చేయాలని, కార్మికులందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంధ్య, జ్యోతి, హరీష్, రామకృష్ణ ,ఉపేందర్, సుదర్శన్ , పాషా , శేఖర్, శ్రీరామ్, యాకయ్య, వెంకన్న, శ్రీధర్ బాబు, హరిప్రసాద్, సోమాని, లక్ష్మణ్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల ధ్రువీకరణ దరఖాస్తుల్లో నిబంధనలు సరళీకరించాలి



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09(జనంసాక్షి ):

ఎస్సీ, ఎస్టీ, బిసి కుల ధ్రువీకరణ దరఖాస్తులలో ప్రభుత్వ గెజిటెడ్ ఉద్యోగుల సంతకాల నిబంధనను తొలగించాలి. జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ) కు వినతి పత్రం అందజేత. కుల ధ్రువీకరణ పత్రాలలో ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల సంతకాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని గురువారం నాడు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ ప్రజలు కుల ధృవీకరణ పత్రాలు పొందడానికి గెజిటెడ్ అధికారుల చుట్టూ సంతకాల కోసం ప్రదక్షిణలు చేస్తున్నారని, కొంతమంది గెజిటెడ్ ఉద్యోగులు సంతకాలు చేయడానికి ససేమిరా నిరాకరిస్తున్నారని దీంతో ప్రజలు సదుర ప్రాంతాలకు వెళ్తూ సమయాన్ని, ఆర్థికంగా నష్టపోతున్నారని సంతకాల కోసం అధికారులను బ్రతిమిలాడుతూ ఇబ్బందులకు గురవుతున్నారని,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుల ధ్రువీకరణ దరఖాస్తులలో ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల సంతకాల నిబంధనను తొలగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విస్తరణ ఉపన్యాసం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 9, (జనంసాక్షి)**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు విభాగం అధ్యాపకుడు డాక్టర్ కంబాల మురళీకృష్ణ ఆధ్వర్యంలో విస్తరణ ఉపన్యాసం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. 2025-26 అకాడమిక్ కార్యక్రమంలో భాగంగా తెలుగు విభాగంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రిసోర్స్ పర్సన్ గా కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం హాజరయ్యారు. తెలుగు సాహిత్యం - ప్రక్రియలు, పరిచయం అనే అంశం గురించి అసోసియేట్ ప్రొఫెసర్ డి లక్ష్మీనరసింహం విద్యార్థులకు వివరించారు. తెలుగు సబ్జెక్టు పాసయ్యామా అని కాకుండా లోతుల్లోకి వెళ్లి చదవడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయని వివరించారు. డిగ్రీ తర్వాత కెరీర్ ను ఏ విధంగా మలుచుకుంటే భవిష్యత్తు బాగుంటుందో వివరించారు. విద్యార్థులు ఈ విషయానికి సంబంధించి పలు సందేహాలు రిసోర్స్ పర్సన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ లక్ష్మీనరసింహంను ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ శాలువాతో సత్కరించారు. తెలుగు విద్యార్థులకు ఉపయోగపడే గొప్ప విషయాలు రిసోర్స్ పర్సన్ తెలియజేశారని ప్రిన్సిపాల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, రిసోర్స్ పర్సన్, అసోసియేట్ ప్రొఫెసర్ డి. లక్ష్మీనరసింహం, తెలుగు అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి నీటి ఎద్దడి నివారణకు కృషి



**తాండూర్, ఏప్రిల్ 09( జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండలం మాదారం గ్రామపంచాయతీ పోచంపల్లి గ్రామంలోని ప్రజలకు ప్రతి ఇంటికి శాశ్వత మంచి నీటి పైపు లైన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ సూరం రవీందర్ రెడ్డి మరియు డి ఈ ఈ మల్లయ్య పాల్గొనడం జరిగింది. వారితోపాటు గ్రామ సర్పంచ్ శ్రీ కుశనపల్లి లక్ష్మణ్ మరియు ఉప సర్పంచ్ శ్రీ సూరం దామోదర్ రెడ్డి ఐ ఎన్ టి యు సి నాయకులు పేరం శ్రీనివాస్ జేఈ ఈ మనోహర్ పాల్గొని కొబ్బరికాయలు కొట్టి గ్రామస్తులకు మంచినీటి పైప్ లైన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబడిన ఈ పైప్ లైన్ గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఇంటికి నీటి ట్యాంకు నుండి నూతన పైప్ లైన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేయడం జరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయబడిన పైప్లైన్ మరమ్మత్తులకు గురి కావడం వల్ల వాటి స్థానంలో నూతన పైప్ లైన్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు మెంబర్ గొర్లపల్లి బాణేష్ కాంగ్రెస్ నాయకులు రమేష్ మరియు పంచాయతీ కార్యదర్శి అల్లావుద్దీన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం,ఏప్రిల్ 10,(జనం సాక్షి )** భారత జాతీయ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ఐ ఎన్ టి యు సి ఆఫీసులో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టెవాడ సురేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో భారత జాతీయ విద్యార్థి సంఘం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. అంతే కాకుండా రాబోయే రోజులలో విద్యార్థులకు ప్రభుత్వానికి మధ్యలో వారదిగా ఉంటూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో భారత జాతీయ విద్యార్థి సంఘం ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు పోతర్ల ప్రేమ్ కుమార్, శనిగరపు , రాజు, నాగరాజు, స్వాతికిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## 5 కోట్ల అభివృద్ధికి సంబంధించిన టెండర్ రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఎమ్మెల్యే కృషితోనే నిర్మల్ పట్టణ అభివృద్ధి

### బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్09, (జనంసాక్షి)** నిర్మల్ పట్టణ అభివృద్ధికి మంజూరైన రూ. 15 కోట్ల కు సంబంధించి పాత టెండర్లను రద్దు చేయడాన్ని నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగానే నిర్మల్ పట్టణాన్ని అమృత్ పథకంలో చేర్చారని గుర్తు చేశారు. ఈ మేరకే కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత్ పథకం కింద మొదటగా 62.50 కోట్లతో పట్టణంలో త్రాగు నీటి సౌకర్యానికి మంజూరైనట్లు తెలిపారు. అలాగే మురికి నీటి శుద్ధి కోసం ( సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా 42 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అత్యవరంగా 50 కోట్లు అవసరమని ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వంకు ప్రతిపాదిస్తే రూ. 15 కోట్లు మంజూరు చేశారన్నారు. కాగా మున్సిపల్ లో కొత్తగా పాలనలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధిని అడ్డుకునేలా తీసుకున్న ఈ టెండర్ రద్దు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేని ఎడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, సీనియర్ నాయకులు మెడిసెమ్మ రాజు, పట్టణ బీజేపీ కౌన్సిలర్లు సాదం అరవింద్, గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, శాంశంక్, ఖమ్మం సురేందర్, జింక సూరి, సాత్విక్, సూరజ్ నాయక్, విఠల్, డా. కృష్ణ మోహన్, ముత్యం, ఈశ్వర్, తో పాటు మాజీ కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో దళితబిడ్డ గజవెల్లి పరమాత్మకు దళితరత్న అవార్డు గ్రహిత



**గూడూరు,ఏప్రిల్09(జనంసాక్షి ):** నిరుపేద కుటుంబంలో పుట్టి తను అనుకున్న లక్ష్యానికి చేరువై సివిల్ ఇంజనీరింగ్ లో ఉద్యోగం సాధించిన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానిలోని ఎస్సి కాలానికి చెందిన గజవెల్లి పరమాత్మ చిన్న వయస్సు నుంచే అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తనకు వచ్చే జీతం నుండి ఎంతో కొంత అనదా లకు ట్రస్ట్ లకు అందజేసేవారని,అనేక సేవా కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషించే వాడని,పేదరికం చదువుకు, అనుకున్న లక్ష్యానికి అడ్డు కాదని,బాసరలో ఐఐఐటీ బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో సివిల్ ఏఈగా ప్రభుత్వ ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచిన గజవెల్లి పరమాత్మకు దళిత అవార్డు రావడం అభినందనీయం.దళితులకు తన వంతు సేవ చేస్తూ సంఘంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు. తెలంగాణ ప్రభుత్వం దళిత రత్న 2026 అవార్డును అందజేశారు.బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పురస్కారాలలో ఆదివారం రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో గజవెల్లి పరమాత్మకు దళిత రత్న అవార్డును అందించారు.దళితులకు సంబంధించిన ఆర్టికల్స్, కళాకారుల నైపుణ్యం,పాటలు, కవిత్వాలు అనేక రంగాలలో కళా నైపుణ్యం కలవాడనీ పేదలకు,బడుగు బలహీన వర్గాల అందరికీ ఆదర్శ ప్రాయుడుగా నిలిచాడు.ఈసందర్భంగా పరమాత్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాకు దళిత రత్న అవార్డుని ఇవ్వడం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తన అవార్డుకు సహకరించిన కుల సంఘ నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## శిక్షణ తరగతులకు హాజరైన బీజేపీ కార్యకర్తలు

### బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు




**గూడూరు,ఏప్రిల్09(జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో గురువారం మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు,వద్దిరాజు రామచంద్ర రావు హాజరైనారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భాజాపా చరిత్ర- వికాసం,బీజేపీ పార్టీని బూత్ స్థాయిలో సంస్థాగత నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ సైనికుల్లగా పని చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామానికి ప్రజల్లోకి తీసుకెళ్లి,వారికీ అర్థమయ్యేలా వివరించాలని,భారతీయ జనతా పార్టీ కార్య పద్ధతి-సైద్ధాంతిక పునాది 4 అంశాలపై కార్యకర్తలకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న,మేరెడ్డి సురేందర్, జిల్లా కార్యదర్శి పూణేం మణిచందన,మండల స్థాయి బూత్ అధ్యక్షులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు మెంబర్లు, రాష్ట్ర,జిల్లా,మరియు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు మద్దతు

### తెలిపిన తెలంగాణ జాగృతి

**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం, ఏప్రిల్ 10,( జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఆర్టిజన్ విద్యుత్ కార్మికుల నిరసన సమ్మెకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు తెలిపింది. తెలంగాణ జాగృతి తరపున వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఎస్ పీ కే సాగర్ వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులు 2016 నుండి నేటి వరకు రెగ్యులర్ గాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి అంటే దానికి ముఖ్యమైన కారణము విద్యుత్ సోదరులే కాబట్టి వారిని దూరం పెట్టొద్దు అని తక్షణమే విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారులు ఆర్టిజన్ కార్మికులను పిలిచి వారి డిమాండ్స్ ఏవో తెలుసుకొని మాట్లాడాలి అని అన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యులు , జిల్లా కలెక్టర్ లు వారం రోజుల లోపు వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనియెడల విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల పక్షాన ఆమరణ నిరాహారదీక్షకైనా సిద్ధమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు రాజేందర్, పూతల నవీన్, ఎండి రియాజ్ ,ఎండి జియా, గోపాల్ నాయక్, పెద్ద క్రాంతి పాల్గొన్నారు.



# ఎయిడ్స్ పట్ల అవగాహనే నివారణకు మార్గం



## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుమల

**కాటారం, ఏప్రిల్ 09 ( జనం సాక్షి):**హెచ్ ఐ వీ, ఎయిడ్స్ వ్యాధి గురించి ముందస్తుగా అవగాహన కలిగివుండాలని, తద్వారా ఎయిడ్స్ వ్యాధిని నివారించడానికి మార్గం సుగమం అవుతుందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో గురువారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన.మౌనిక హెచ్ఐవి, ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా హాజరైన కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ మనలో చాలామందికి తమ హెచ్ఐవి స్థితి తెలియదనీ , ముందస్తుగా అవగాహన కలిగి ఉండి, సరైన సమయంలో హెచ్ఐవి ఉన్నది లేనిది అనే స్థితిని తెలుసుకుంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు.డాక్టర్ మౌనిక మాట్లాడుతూ. హెచ్ఐవి వ్యాధి నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుందని, అసురక్షిత లైంగిక సంబంధాల వలన, కలుషితమైన సూదులు సిరంజిల ద్వారా, కలుషితమైన రక్తాన్ని మరోకరికి ఎక్కించడం ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ ఐ వీ సంక్రమణ జరుగుతుందని వివరించారు. కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించడం ద్వారా హెచ్ఐవి నీ నివారించవచ్చనీ అన్నారు. వివాహానికి ముందు శృంగారం వద్దు. వివాహం తరువాత జీవిత భాగస్వామితో మాత్రమే శృంగారం, సరైన విధంగా ప్రతిసారి కండోమ్ లు ఉపయోగించడం ద్వారా సుఖరోగాలను అదుపు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతిసారి డిస్పోజబుల్ సిరంజీ, నీడిల్ మాత్రమే ఉపయోగించడం ద్వారా , ప్రభుత్వం చే గుర్తింపబడిన బ్లడ్ బ్యాంక్ రక్త నిధి నుంచి పొందిన రక్తాన్ని మాత్రమే ఉపయోగించాలన్నారు. హెచ్ఐవి లేదని ధ్రువీకరణ పత్రం ప్రతి బ్యాగు పై ఉందో లేదో సరిగా పరిశీలించాలని తెలిపారు. తల్లికి హెచ్ఐవి ఉన్నా సరే అవసరమైన మందులు వాడితే పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా నివారించవచ్చనీ పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ పరీక్ష ప్రభుత్వ ఆసుపత్రులలోని ఐసిటిసి లలో ఉచితంగా చేస్తారనీ, అలాగే ఈ కేంద్రాల్లో హెచ్ఐవి పరీక్షతోపాటు కౌన్సిలింగ్ , తగిన సూచనలు, సలహాలు, ఇతర ఉచిత సేవలకు సంబంధించిన సమాచారం అందిస్తారని వివరించారు. హెచ్ఐవి సోకిన తల్లికి పుట్టిన బిడ్డకు 18 నెలల లోపు హెచ్ఐవి పరీక్షలు చేయించాలనీ సూచించారు. హెచ్ఐవి సోకిన ప్రతి తల్లి, బాధిత వ్యక్తులు ఏఆర్టి మందులు వెంటనే తీసుకోవడం ప్రారంభించాలనీ, తద్వారా వైరల్ లోడ్ పెరగకుండా సకాలంలో చర్యలు చేపట్టవచ్చని అన్నారు. హెచ్ఐవి పాజిటివ్ అయిన వ్యక్తులు క్షయ వ్యాధి టిబి వచ్చే అవకాశం ఉంటున్నందున తేమడ పరీక్షలను చేయించుకోవాలని కోరారు. కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక తో పాటు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, స్టాఫ్ నర్స్ కృపావరం, ఫార్మసిస్ట్ రసియా, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, మహిళా హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి, జాడి శ్యామల, ఇమ్మా నియేల్, సురేష్ , ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితం పూలపాన్పు కాదని తెలివి తేటల సామర్థ్యంతో ముందుకు సాగాలి

## ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్.



**మహదేవపూర్: ఏప్రిల్ (జనం సాక్షి)** ,జీవితం పూలపంపు కాదని తెలివితేటలతో ముందుకు సాగాలని మానసిక ఆరోగ్యం సవాళ్లు అనే అంశంపై స్థానిక డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ జర్నీ విజయ్ కుమార్ అన్నారు.గురువారం రోజున స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్ లో కెమిస్ట్రీ అధ్యాపకులు వేముల రమేష్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం సవాళ్లు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ. ప్రతిమనిషి జీవితం ఎన్నో సవాళ్లు, సమస్యలతో నిండివుంటుందని, జీవితం పూలపాన్పు కాదని తెలివి తేటలు, సామర్థ్యంతో ముందుకు సాగాలని, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని సూచించారు .అలాగే శారీరక వ్యాయామం, న్యాయబద్ధమైన జీవనం, సామాజిక స్పృహ, ఇతరులతో పోల్చుకోవడం తగ్గించుకోవాలని, పగ,ప్రతీకారం, ద్వేషం వంటి భావాలకు దూరంగా ఉండటం అవసరమని విద్యార్థులకు సూచించారు. అలాగే మంచి సామాజిక సంబంధాలు, సరైన నిద్ర, విశ్రాంతి, జీవన నాణ్యత, కృతజ్ఞత భావం సమతుల్య జీవనశైలి అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మానసిక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరు యోగ చేయాలని శారీరక ఆరోగ్యానికి ఎక్సర్సైజ్ అలవాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ




**పరకాల, ఏప్రిల్ 9 (జనం సాక్షి):**పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురువారం రోజున పరకాల టౌన్ ,పరకాల, దామెర, ఆత్మకూరు,నడికూడ మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో స్మార్ట్ ఫోన్ల వినియోగం ద్వారా ప్రజలకు పారదర్శకంగా అంగన్వాడి సేవలు అందుతాయని అన్నారు.పరకాల ప్రాజెక్ట్ పరిధిలో 165 మందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశామన్నారు.ఐసిడిఎస్ ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, 0-6 సంవత్సరాల పిల్లలకు,6 రకాల సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గర్భిణీలు, బాలింతల చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడానికి మొబైల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుంది అన్నారు.

# పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలి



**మహబూబాబాద్, ఏప్రిల్ 09(జనం సాక్షి ):**పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా) మహబూబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, సోమ గోవర్ధన్, వీరస్వామి, టి. మురళీధర్ స్వామి, సుంకర వెంకటేశ్వర్లు, బండ. ఆశయ్య మొదలగువారు రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి. సీతక్కకి మహబూబాబాద్ కు వచ్చిన సందర్భంగా వారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2024 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు నేటి వరకు బకాయిలను విడుదల చేయనందున వెంటనే విడుదల చేయాలని మంత్రినీ కోరామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 250 మంది ఉద్యోగుల, ఉపాధ్యాయుల బకాయిలు రాక అనారోగ్యంతో ప్రాణాలు వదిలినారనీ, ఇప్పటికైనా మాది న్యాయమైన కోరిక ఇది హక్కు కావున ప్రభుత్వం మానవత్వంతో రిటైర్డ్ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఏక మొత్తంలో బకాయిలను చెల్లించి మా ప్రాణాలు కాపాడుతారనిరిటైర్డ్ఉద్యోగుల,ఉపాధ్యాయలతరఫునమంత్రికి వినతిపత్రం అందించామన్నారు.

## జర్నలిస్టుల జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం,ఏప్రిల్ 10,( జనం సాక్షి)**ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు



నాల్గవ స్థంభంగా కీలక పాత్ర పోషిస్తున్నారు వారి ఐక్యతే వారి శక్తి అని హక్కుల సాధనకు అందరూ ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉంది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఏప్రిల్ 23, 24 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి మహాసభలు జర్నలిస్టుల సమస్యలు, సవాళ్లు, భవిష్యత్ దిశపై చర్చించే కీలక వేదికగా నిలుస్తాయని అన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఒకేచోట చేరి తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తి అభివృద్ధికి దోహదం కలుగుతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణకు ఇలాంటి సమావేశాలు మార్గదర్శకంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు ఎడ్ల. సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ్మటి రవీందర్, గట్టు రవీందర్, కడపాక రవి, కారుకూరి సతీష్, వెంకటేశ్వర్లు, మారుపెల్లి చంద్రమౌళి, రాచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



**కమలాపూర్, ఏప్రిల్ 09 (జనం సాక్షి) :-** అంబేద్కర్ యువజన సం ఘం మండల ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాము అధ్యక్షతన అంబే ద్కర్ యువజన సంఘం నాయకుల సమావేశం గురువారం అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పండుగను పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించాలని చర్చించారు. ప్రతి జయంతి సందర్భంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినట్లుగానే ఈ సారి కూడా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పుల్ల వినోద్ కుమార్ తెలిపారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులుగా మాట్ల రమేష్,పుల్ల శంకర్,పుల్ల శ్రీనివాస్,పుల్ల ఐలయ్య,పుల్ల శోభన్ బాబు,చైర్మన్ గా గ్రామ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్,వైస్ చైర్మన్ గా శనిగరపు వంశీ, కోశాధికారిగా కొయ్యడ అక్షయ్, డైరెక్టర్లుగా పుల్ల రాజు, జన్ను బిక్షపతి, ఒస్కుల పవన్ కళ్యాణ్, మాట్ల కళ్యాణ్,పుల్ల శ్రీకాంత్, మాట్ల మహేశ్వర్, గిన్నారపు సుధీర్ ఎన్నికయ్యారు అని తెలిపారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులకు పుల్ల వినోద్ కుమార్,కొలుగూరి రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా ఎన్నికైన ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఉండకపోతే తాను ఉప సర్పంచ్ అయ్యేవాడిని కాదని ఆయన రాసిన రాజ్యాంగ ఫలాల వలనే ఉన్నత చదువులు చదివి అంబేద్కర్ కలలు కన్న ఆశయాలను నెరవేర్చాలంటే చదువు ఒక్కటే కాదని రాజకీయాల్లో కూడా క్రియాశీలక పాత్ర పోషించాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. జయంతికి అతి తక్కువ సమయం ఉన్నందున ప్రతి కుల సంఘాల పెద్దలను కలిసి అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరనున్నట్లు చెప్పారు.

## మన ఇసుక వాహనం' రేట్ చార్ట్ ఆవిష్కరణ




**నిర్మల్ రూరల్, ఏప్రిల్9 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో గురువారం కలెక్టర్ అభిలాష అభినవ్ 'మన ఇసుక వాహనం' రేట్ చార్ట్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఇసుక విక్రయాల్లో పారదర్శకత పెరిగి ప్రజలకు నిర్మాణ అవసరాల కోసం ఇసుక సులభంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి మైన్స్ హరి ప్రసాద్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### మిత్రమండలి ఆధ్వర్యంలో

## బద్రి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**నిర్మల్ రూరల్, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ హోస్ట్ కమిటీ కో–చైర్మన్‌గా ఎన్నికైన మిత్రమండలి సభ్యుడు బద్రి శ్రీనివాస్ ను నిర్మల్ మున్నూరుకాపు మిత్రమండలి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రమండలి సభ్యులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈ పదవిలో ఆయన మరింత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షులు అప్పాల మహేష్, ఉపాధ్యక్షులు అయ్యానగారి శ్రీనివాస్, నలమాల పోశెట్టి, సంయుక్త కార్యదర్శులు ఒడనం రాజేందర్, కూన చంద్రాకాంత్, కోశాధికారి అదుముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దె కాంగ్రెస్ లక్ష్యం

- గ్రామాల అభివృద్ధి కొరకు రూ. 1.95 కోట్ల రూపాయల నిధులు...
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



**మంగపేట (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గ్రామాల అభివృద్దె లక్ష్యంగా ప్రజాపాలనను అందిస్తుంది అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మండలంలోని పలు గ్రామాలలో స్పెషల్ గ్రాండ్ కింద అభివృద్ధి పనులకు రూ.1 కోటి 95 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు గుమ్మడి సోమయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని బుచ్చంపేట గ్రామానికి రూ.35 లక్షల రూపాయలు, చెరుపల్లి గ్రామానికి రూ. 45 లక్షలు, తిమ్మంపేట గ్రామానికి రూ. 70 లక్షలు, కొత్త మల్లూరు గ్రామానికి రూ.15 లక్షలు,అక్కినపల్లి మల్లారం గ్రామానికి రూ.30 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, సిసి డ్రైనేజీలను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాల 10 సంవత్సరాల కాలంలో ఒక్క గ్రామంలో నైనా సిసి రోడ్లు పోసిన దాఖలాలు లేవని ప్రజా పాలన ప్రభుత్వ వచ్చిన అనంతరం అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నాయని ఆయన అన్నారు. ఇందుకు సహకరిస్తున్న మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## లోడ్పల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు



**పెంచికల్ పేట్ ఏప్రిల్ 9(జనంసాక్షి):** పెంచికలపేట్ మండలం లోని లోడ్పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సహకారంతో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎస్. ఐ. మాట్లాడుతూ గ్రామంలో భద్రతా పరిరక్షణను మరింత బలోపేతం చేయడం, నేరాలను అరికట్టడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని ముఖ్య కూడళ్లలో, రహదారుల వద్ద ఈ సీసీ కెమెరాలను అమర్చడం జరిగింది. ఈ సీసీ కెమెరాల వల్ల అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించవచ్చని, నేరాల నియంత్రణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని,గ్రామ పంచాయతీ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారని అన్నారు . గ్రామ ప్రజలు పోలీసుల ఈ చర్యను స్వాగతిస్తూ, భద్రత కోసం ఇలాంటి చర్యలు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు.

## సమాజ సేవ ఓకే ఆర్ ఫౌండేషన్ ధ్యేయం



**ఖానాపూర్ రూరల్ (జనంసాక్షి):** సమాజ సేవ ఓకే ఆర్ ఫౌండేషన్ ధ్యేయం గా పనిచేస్తుంది అనే పదానికి నిదర్శనంగా నిలుస్తుంది ఓకే ఆర్ ఫౌండేషన్ అని చెప్పుకోవచ్చు ఖానాపూర్ మండలం చుట్టూ పక్కన గల గ్రామాల్లో నిరుపేదలకు అన్న గా అండగా నిలుస్తున్న ఓకే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఒడ్డే పల్లి కృష్ణం రాజు గత కొన్ని ఏళ్లుగా నీరు పెదలకు అండగా నిలుస్తున్నారు. గురువారం ఖానాపూర్ పట్టణం లోని శాంతి నగర్ కు చెందిన గడ్డం తిరుమల రాజేష్ కుమార్తె రవళి వివాహం నిశ్చయం కావడంతో విషయం తెలుసుకున్న ఒకే ఆర్ ఫౌండేషన్ మిత్ర బృందం వారి నివాసానికి వెళ్ళి క్వింటాల్ బియ్యాన్ని వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఒకే ఆర్ మిత్రబృందం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్ధి

## పట్ల కట్టుబడి పనిచేస్తున్న సర్పంచ్ హాశీనా

**మహదేవపూర్ (జనంసాక్షి):** స్థానిక సర్పంచ్ హసీనా భాను చొరవతో ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఉన్న పాత విద్యుత్ స్తంభాలు నివాసాలకు అడ్డురావడంతో వాటిస్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ హసీనా భాను మాట్లాడుతూ. మహదేవపూర్ గ్రామంలో జూకంటి వెంకన్న ఇంటి సమీపంలో విద్యుత్ స్తంభాలు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అడ్డురావడం వల్ల ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకొని సమస్యను విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కారం చూపుతున్న సర్పంచ్ హసీనా బాను సేవలు మరువలేనివని గ్రామప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం స్వామి బల్ల పద్మ ఆడుప మానస మహమ్మద్ బిన్ అలీ కొండపల్లి రాములు కరంటు లైన్మెన్ షౌకత్ అలీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## గూడూరు మండల విద్యాశాఖ అధికారిగా సుజాత



**గూడూరు, (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల విద్యాశాఖ నూతన అధికారిగా గూడూరు గర్ల్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సుజాత నియమితులయ్యారు. కాగా పాత విద్యాశాఖ అధికారి ఏసీబీ దాడుల్లో పట్టుబడాగా విద్యాశాఖ గూడూరు మండల విద్యాశాఖ అధికారి బాధ్యతలను సుజాతకు అప్పగించారు.

## కాటారం గ్రంథాలయ శాఖను ఆకస్మిక తనిఖీ

### జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ శ్రీ కోట రాజబాబు



**కాటారం (జనంసాక్షి):** గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కోట రాజబాబు శాఖ గ్రంథాలయం కాటారమును ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా చైర్మన్ గ్రంథ పాలకురాలుతో, మాట్లాడుతూ రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, సమయపాలన పాటించాలని, సభ్యత నమోదు పెంచాలని, పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా పుస్తకములను ,దినపత్రికలను వారపత్రికలను , పోటీ పరీక్షల మ్యాగ్జిన్సును అందుబాటులో ఉంచాలని, రీడర్స్ కోరిన పుస్తకాలను వెంటనే తెప్పించాలని గ్రంథాలయ పాలకురాలు శ్రీమతి పి.రజిత ఆదేశించినారు.

## పెద్ద వంగర వినాయక వైన్స్ షాప్ అకస్మిక తనిఖీ



**పెద్దవంగర, ఏప్రిల్09 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని వినాయక వైన్ షాప్ ను ఎక్సైజ్ సీఐ బూస అశోక్ గురువారం స్థానిక పెద్దవంగర ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ గౌడ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాప్ లో మద్యం మద్యం నిల్వలు, రికార్డులను పరిశీలించి మద్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పమన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం అమ్మకాలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జ్ ఎస్సై ఎన్ శంకర్ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో సమీక్ష సమావేశం

### తహసిల్దార్ తూకుంట్ల వసంతరావు



**చిట్యాల, (జనంసాక్షి):** మండల కార్యాలయంలో సిబ్బంది కి నూతనంగా వచ్చిన తహసిల్దార్ తూకుంట్ల వసంతరావు కార్యాలయంలో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సాదా బైనామా, భూభారతి, ఇతర ముఖ్యమైన రెవెన్యూ అంశాలపై సవివరంగా చర్చించడం జరిగింది. ప్రజలకు సంబంధిత సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, కార్యాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్, ఆర్ ఐ పోకల రాజేందర్, జిపిఓఎస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధులు, స్త్రీ, శిశు, మాత సంక్షేమం కోసం

# ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

6 గంటల వరకు జిల్లాలోని వయోవృద్ధులు వివిధ క్రీడలలో పాల్గొనవచ్చని, తద్వారా మానసిక ప్రశాంతతబి ఉల్లాసంగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో సుమారు 12 లక్షల వ్యయంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ కేంద్రం నిర్వహించడం జరుగుతుందన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పిల్లలు ప్రేమగా చూసుకోవాలని, వారిని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో వదిలేయడం తగదని సూచించారు. ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కేంద్రంలో టీవీ, దినపత్రికలు మ్యాగజీన్, పాటల పోటీలో క్యారమ్స్, చెస్, మొదలగైన ఆటలు అందుబాటులో ఉంటాయని, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కేంద్రంలో ప్రథమ చికిత్స ఆరోగ్య సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి వారానికి ఒకసారి ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉంటారని, వారి యొక్క ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మల్టీ గ్రైన్ ఆల్ఫా ఆహార పదార్థాలతో అందించడం జరుగుతుందని తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా వయవృద్ధులు గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు వివిధ పథకాలను ప్రవేశపెట్టి వారి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు (1368) మొబైల్ ఫోన్ల పంపిణీ చేయడం జరిగిందని తద్వారా క్షేత్రస్థాయిలో డిజిటల్ విధానంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే పథకాలు పౌష్టిక ఆహారం, స్థితిగతులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా అప్లోడ్ చేయడం పారదర్శకంగా పాలన కొనసాగుతుందన్నారు. పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని మహబూబాబాద్ కేంద్రంగా ఈరోజు నుండి ప్రారంభించారు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహార పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలు, ఆహార పంపిణీ అంశాలను నమోదు చేయవచ్చని, దీని ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం పోషణ్ పఖ్వాడా కార్యక్రమం లక్ష్యమని, ఈ కార్యక్రమం ఈ నెల 9 నుంచి 23 వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకొని శాసనసభలో వృద్ధుల సంక్షేమ చట్టం ప్రవేశపెట్టి అమలుపరచి నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ లో డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, రిటైర్డ్ ఉద్యోగులు వయవృద్ధుల కోసం ఇక్కడ వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సభను ఉద్దేశించి ప్రసంగించి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు ముందుకు సాగుతా రని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. అనిల్ కుమార్, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, సిడిపిఓలు శిరీష, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు వెంకటాపురం మండల కేంద్రంలో ప్రజా దర్బార్

- **ప్రజా దర్బార్ లో పాల్గొననున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 9(జనం సాక్షి ):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తహసిల్దార్ కార్యాలయంలో నేడు శుక్రవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా. శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యం లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ మాట్లాడుతూ...నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో వెంకటాపురం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్ అన్నారు.వెంకటాపురం, వాజేడు, మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరు నాగారం మండలాలకు చెందిన ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని కోరారు . ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ పి, డి ఎఫ్ ఓ, ఆర్డీఓ అన్ని శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయ అధికారులు, సంబంధత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు,తప్పనిసరిగా హాజరు కావాలని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# హనుమకొండ జిల్లాను వరంగల్‌లో కలిపి మహానగరాన్ని అభివృద్ధి చేయండి

- **పార్టీ,పౌర సంఘాల బాధ్యులు, మేధావులు, నాయకుల డిమాండ్..**

**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 9( జనం సాక్షి) :**హనుమకొండ జిల్లాను వరంగల్ జిల్లాలో విలీనం చేసి ఈ మహా నగరాన్ని రెండవ అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దాలని పౌర సంఘాలు, మేధావులు, నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని హనుమకొండ ప్రెస్ క్లబ్ లో పౌర సంఘాలు మేధావులు నాయకులు నిర్వహించిన సదస్సుకు విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షత వహిస్తూ మహానగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేయకూడదు అన్నారు. వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధిస్తే రాష్ట్ర రాజధానితో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాలు అభివృద్ధి చోదక కేంద్రాలుగా ఎదుగుతాయని, ఆశించిన రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశే మిగిలిందని గత 40 సంవత్సరాల నుండి తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ నగరం అభివృద్ధిగానే కొనసాగుతున్నదని, అన్ని జిల్లాలతో కలిసి మూడు కోట్ల ఆరవై లక్షల ప్రజల అభివృద్ధి కావాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్ నగరాన్ని ముక్కలు చేసి, నగరం భూములను పార్కులను కబ్జా చేసి,



జైలును కూలగొట్టి భూములు మహారాష్ట్ర బ్యాంకుకు తాకట్టు పెట్టి నగరం అభివృద్ధిని విచ్ఛిన్నం చేశారని ప్రస్తుత ప్రభుత్వం కూడా రెండు జిల్లాలను కలపడం లోను, వరంగల్ మహానగర పునర్నిర్మాణం చేయడంలో తత్సారం చేస్తుందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కొత్త జిల్లాలు రాష్ట్ర అనేక జిల్లాల కంటే వెనుకబడి ఉన్నాయని ముఖ్యంగా హనుమకొండ జిల్లా దయనీయంగా చివరగా 33 వ స్థానంలో ఉన్నదని ఫోరం ఫర్ బెటర్ వరంగల్ చైర్మన్ కొండూరు సుధాకర్ ప్రభుత్వ గణాంకాలతో వివరించారు. వరంగల్ మాజీ మేయర్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమ ఫలితంగా ఈ రెండు జిల్లాలను వరంగల్ జిల్లాగా ప్రకటించడానికి సిద్ధపడ్డ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను ఆక్షేపిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం చేసిన ప్రకటన అడ్డు పుల్లగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఇతర జిల్లాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూనే 1400 సంవత్సరాల చారిత్రిక నేపథ్యం గల వరంగల్ నగర ప్రజల ఆకాంక్షను ఇంకెంతో కాలం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. వరంగల్ ఈస్ట్ చుట్టూ ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అభివృద్ధికి అవసరమైన జంక్షన్ లను నిర్మాణం చేసి మౌలిక వసతులతో పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ వరంగల్ మహా నగర అభివృద్ధిని అడ్డుకున్నారని అనేక పోరాటాలకు పురిటిగడ్డ అయినా వరంగల్ నగర ప్రజల ఐక్యతను, రాజకీయ చైతన్యాన్ని ఓర్వలేకనే నగరాన్ని విభజించడం జరిగిందన్నారు. ప్రముఖ జర్నలిస్టు దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా మంత్రులు, పార్లమెంటు సభ్యులు ఐక్యతతో ప్రభుత్వాన్ని ఒప్పించి నగర ఏకీకరణ తో పాటు జిల్లా పునర్నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా నాయకులు ఏదునూరి వెంకటరాజం మాట్లాడుతూ కేవలం పాలకుల కాంట్రాక్టు, వ్యాపారాల కొరకే నగరాన్ని విభజించారని నగర ప్రజలు ఎన్నడూ కోరలేదన్నాడు.



# 1.80 కోట్లతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం

**వెంకటాపూర్(రామప్ప), ఏప్రిల్ 9 (జనం సాక్షి):** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు డా.దనసరి అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు గురువారం రోజున వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో 1.80 కోట్ల రూపాయల సీసీ రోడ్లు పనులను కొబ్బరికాయ కొట్టి, ప్రారంభం చేసిన లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ బోమ్మకంటి వంశావతి రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోపాటు ఉపసర్పంచ్,పాలకవర్గం మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి అవగాహన ర్యాలీ




**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 09 (జనం సాక్షి):** హెచ్ఐవి లేదాఎయిడ్స్ పై సమాజంలో అవగాహన పెంపు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేయడం, వ్యాధిపై ఉన్న స్టిగ్మాను తగ్గించడం, నివారణ చర్యలను బలపరచడం లక్ష్యంగా గురువారం మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యం లో నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా కోర్టు మహబూబాబాద్ నుండి ప్రారంభమై ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు హెచ్ఐవి నివారణ, సురక్షిత జీవన విధానాలపై సందేశాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ, హెచ్ఐవి వ్యాధి పట్ల భయం అవసరం లేదని, సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. సమాజంలో ఉన్న అపోహలు, వివక్షను తొలగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్జున్ హెచ్ఐవి నివారణలో జాగ్రత్తలు, సురక్షిత చర్యలపై వివరించారు. నర్సింగ్ విద్యార్థులు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది, సర్వోదయ యువజన స్వచ్ఛంద సంస్థ సభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. అనంతరం జిల్లా కారాగారం లో హెచ్ఐవిల/ టిబి/ హెపటైటిస్ మొదలగు వాటిపైన ఖైదీలకు స్క్రీనింగ్ నిర్వహించబడింది. తదుపరి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక హెల్త్ కాంప్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అర్జున్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎస్‌యూవో వడ్డేబోయిన శ్రీనివాస్, హెచ్ఐవి/ఎయిడ్స్ సిబ్బంది దిశ సారంగం, ఐసిటిసి' కౌన్సిలర్ రమేష్, వీరస్వామి, ఎస్ఎస్‌కే రమేశ్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ నుండి శాంతారాజ్ వారి సిబ్బంది, వర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, లింక్ వర్కర్ సిబ్బంది కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.